
విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం శ్రీ సత్యసాయి 5
శనివారం 18 జూలై 2026

# ఉదిరిపికొండ (పి జి ఆర్ ఎస్) లో కలెక్టర్ కు ఘన స్వాగతం

- ప్రజల భూ సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ ను కోరిన పోలా మహేష్
- 250 అర్జీలు పైగా భూ సమస్యల పైనే అర్జీలు స్వీకరణ
- స్కూలుకు ఆట స్థలాన్ని కేటాయించాలని ఎమ్మార్వో కు సిఫార్సు చేసిన జిల్లా కలెక్టర్







కూడేరు, జూలై 17 (అనంత ప్రభ)
రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కూడేరు మండల పరిధిలోని ఉదిరిపికొండ గ్రామంలో శుక్రవారం రోజున "ఒక నెల, ఒక గ్రామం, నాలుగు సందర్శనలు" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు మరి ముఖ్యంగా రెవెన్యూ అధికారులు , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షులు పోలా మహేష్ జిల్లా కలెక్టర్ కు స్వాగతం పలికారు. అనంతరం స్థానిక తెదేపా నాయకులు గ్రామ కమిటీ అధ్యక్షులు,పోలా మహేష్ జిల్లా కలెక్టర్ తో ప్రజా సమస్యల పరిష్కార వేదిక గా శుక్రవారం రోజున ఉదిరిపికొండ గ్రామ రెవెన్యూ నందు ప్రజల యొక్క భూ సమస్యలను పరిష్కరించాలంటూ పోలా మహేష్ జిల్లా కలెక్టర్ ను కోరారు. గత కొన్ని దశాబ్దాలుగా స్థానిక రైతులు భూములను సాగు చేసుకుంటూ ఆన్లైన్ వెబ్ ల్యాండ్ నందు నమోదు చేసుకుని బ్యాంకులో రుణాలను మరియు ప్రభుత్వ సబ్సిడీలను అందుకుంటున్నప్పటికీ 2019 మధ్య కాలంలో తమ భూములను ఆన్లైన్ నుండి తొలగించడంతో ప్రభుత్వ సబ్సిడీలు అందక రైతులు నిరాశ్రయులయ్యారని ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ ప్రజల భూసమస్యలు సమస్యల గాని మిగిలిపోయాయని వెబ్ లాండ్ నుంచి రైతుల భూములను తొలగించడం వల్ల నానా అవస్థలు పడుతున్నారని దాంతో రైతుల యొక్క భూములను త్వరితగతిన ఆన్లైన్లు పునర్ధరించి వారికి అసైన్మెంట్ పట్టాలు అందించి రైతులను ఆదుకోవాలంటూ తెదేపా నాయకులు పోలా మహేష్ జిల్లా కలెక్టర్ కు విన్నవించారు. అందుకు స్పందించిన జిల్లా కలెక్టర్ మండల తహశీల్దారు మోహన్ కుమార్ ను ఆదేశించారు. ఉదిరిపికొండ గ్రామంలో ప్రత్యేక గ్రామసభను ఏర్పాటు చేసుకొని భూముల సర్వే చేయించి అర్హత మేరకు రైతులకు సమస్యను పరిష్కరించాలంటూ తహశీల్దారు కు తెలియజేశారు. అలాగే గ్రామంలోనే త్రాగునీటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని తాగునీటి కోసం నూతన బోరును ఏర్పాటు చేయాలని కలెక్టర్ ను కోరగా కలెక్టర్ సంబంధిత ఎంపీడీవో కు సిఫార్ చేశారు. నూతన బోరును ఏర్పాటు చేసి తాగునీటిని సరఫరా చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి దాదాపు 250కు పైగా ఆర్జీలు రాగా అందులో ప్రధానంగా 200 అర్జీలు భూ సమస్యలు ఉన్నట్లు మిగతా 50 అర్జీలు పెన్షన్ తదితర అంశాలకు సంబంధించిన అర్జీలు ప్రజల ద్వారా వచ్చినట్టు రెవెన్యూ అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దారు మోహన్ కుమార్,రీసర్వే డిప్యూటీ తహశీల్దారు ప్రసాద్, సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దారు శాంత కుమారి, ఎంపీడీవో కుళాయి స్వామి, ఆర్డబ్ల్యూఎస్ నాగ దివ్య,ఎంఈఓ మహమ్మద్ గౌస్, ఎంఈఓ – 2 సాయి కృష్ణ, ఏపీఓ పోలేరయ్య ,వెటర్నరీ డాక్టర్ శ్రీనివాసులు, మండల ఏవో శుభకర, ఏఈఓ, రాఘవేంద్ర, దిలీప్ కుమార్, వీహెచ్ఎ కీర్తన, హౌసింగ్ అధికారులు, గ్రామ రెవెన్యూ అధికారులు గోపాల్, కుళాయి స్వామి, ఇమ్రాన్, మంజు, అధికారులు గ్రామ సర్వేయర్లు, సుజాత, సుమాంజలి, నీలకంఠ, హరి, వడ్డే రాము, విశాల్, స్థానిక తెదేప నాయకులు పోలా మహేష్, కే.వీరభద్ర, విరూపాక్షి, సుధాకర్ నాయక్, నరసింహయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## జూలై 19న హంద్రీ-నీవా కాలువ యాత్రను జయప్రదం చేయండి

- హంద్రీనీవా పేస్-2 లైనింగ్ పనులు పరిశీలన
- పాదయాత్రకు హాజరవుతున్న వై. విశ్వేశ్వర్ రెడ్డి, సాకే శైలజనాథ్, అనంత వెంకటరామిరెడ్డి






కూడేరు, జూలై 17 (అనంత ప్రభ)
కూడేరు మండల పరిధిలోని పి. నారాయణపురం, చోళ సముద్రం పరిధిలోని హంద్రీనివా ఫేస్-2 లైనింగ్ పనులను ఉరవకొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వైసీపీ సమన్వయకర్త వై. విశ్వేశ్వర రెడ్డి జులై 19వ తేదీ ఆదివారం రోజున వైసిపి నాయకులు కార్యకర్తలు, పార్టీ శ్రేణులు రైతులతో కలిసి పరిశీలించినట్లు ఉరవకొండ వైసిపి కాంగ్రెస్ పార్టీ తెలిపింది. ఈ నెల 19వ తేదీ ఆదివారం ఉదయం9-30 గంటలకు కూడేరు మండలం చోళ సముద్రం నుండి, పి.నారాయణపురం పోయే మార్గంలో గల హంద్రీ-నీవా కాలువ రెండవ దశ లైనింగ్ పనుల పరిశీలన,మన పార్టీ ప్రాజెక్టుల టాస్క్ ఫోర్స్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరుగుతుంది. ఈ కార్యక్రమంలో రాయలసీమ ప్రాజెక్టుల టాస్క్ ఫోర్స్ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు శైలజానాథ్ ,పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి ,ఉరవకొండ నియోజకవర్గం ఇన్చార్జ్ వై విశ్వేశ్వర్ రెడ్డి మరియు అన్ని నియోజక వర్గాల ఇన్చార్జులు,జిల్లా పార్టీ నాయకులు,మేధావులు, సాంకేతిక నిపుణులు, పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమం ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలం పి. నారాయణపురం పరిధిలో జరుగుతున్నందున అన్ని మండలాల నుంచి ముఖ్య నాయకులు మరీ ముఖ్యంగా కూడేరు,బెలుగుప్ప మండలాల పరిధిలోని అన్ని గ్రామాలలో గల వైసిపి పార్టీ కార్యకర్తలు,నాయకులు, ప్రజలు,రైతులు పెద్ద ఎత్తున హాజరు కావాలిని అలాగే మనతో పాటు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి కూడా రైతులు,ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. కావున సకాలంలో అందరూ హంద్రీనీవా పేస్-2 లైనింగ్ పనుల పాదయాత్ర లో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఉరవకొండ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తెలిపింది. పాదయాత్రలో పాల్గొన్న ప్రతి ఒక్కరు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కూడేరు ఎంపీపీ నారాయణ రెడ్డి తోటలో భోజనం ఏర్పాట్లు చేసినట్లు కూడేరు వైసీపీ పార్టీ తెలిపింది.

## హంద్రీనీవా రెండవ దశ కాల్వ పరిశీలన పనులను జయప్రదం చేయండి



ఉరవకొండ, జులై 17 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు. ఈనెల 19వ తేదీ ఉదయం 9:30 గంటలకు, కూడేరు మండలం చోళ సముద్రం గ్రామంలో ఉరవకొండ నియోజకవర్గం ఇంచార్జ్ వై. విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన హంద్రీ-నీవా రెండవ దశ కాలువ పరిశీలన యాత్రను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండు సంవత్సరముల కాలంలో హంద్రీ-నీవా మొదటి దశ వెడల్పు పనులు, రెండవ దశ లైనింగ్ పనులకు సుమారు 3850 కోట్లు వెచ్చించి ఖర్చు చేసినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. ఈ పనుల వల్ల ఇటు ప్రజలకు, అటు రైతులకు ఏమేరకు ప్రయోజనం జరిగింది? పనులలో నాణ్యతా లోపాలు ఏమైనా ఉన్నాయా? తదితర విషయాలను ప్రత్యక్షంగా చూసి తెలుసుకొని, ఏవైనా లోపాలు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలనే సదుద్దేశంతో చేపట్టబోయే ఈ కార్యక్రమంలో ప్రాజెక్టుల టాస్క్ ఫోర్స్ రాష్ట్ర నాయకులు, సాంకేతిక నిపుణులు, అన్ని నియోజకవర్గాల ఇన్చార్జిలు, జిల్లా పార్టీ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమం హంద్రీ-నీవా రెండవ దశ కింద గల స్థానిక ప్రజలు, రైతుల సమక్షంలో జరుగుతున్న కారణంగా సంబంధిత ప్రజలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మేకల సిద్ధప్ప, మండల పార్టీ అధ్యక్షులు ఎర్రి స్వామి రెడ్డి, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి ముత్తులూరు అశోక్, పట్టణ అధ్యక్షులు ఈడిగ ప్రసాద్, మూలగిరిపల్లి ఓబన్న, ఎస్సీ విభాగం నాయకులు బసవరాజు, ఏ.సీ. ఎర్రి స్వామి గారు, ధనుంజయ, వేమన్న, మహానంది చిన్న బీమా, అమిదాల తిప్పయ్య తదితరులు పాల్గొన్నారు

## ఉమ్మడి జిల్లాలో తొలి వసతి గృహం మనమే పూర్తి చేశాం,ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ



ఆత్మకూరు, జూలై 17 (అనంత ప్రభ)
ఉమ్మడి జిల్లాలో తొలి వసతి గృహాన్ని మనమే పూర్తి చేశామని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఆత్మకూరు మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన కస్తూరిబా గాంధీ బాలికల జూనియర్ కళాశాల భవనాలను ఆమె ప్రారంభించారు. దీంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే సునీతకు స్థానిక టీడీపీ నాయకులు, గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. టపాసులు కాలుస్తూ, పూల వర్షం కురిపిస్తూ అభిమానం చాటుకున్నారు. ముందుగా ఆత్మకూరు మండల కేంద్రంలో 56 లక్షల ఎన్.హెచ్.ఎం నిధులతో నిర్మించబోవు పబ్లిక్ హెల్త్ యూనిట్ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఆమె కస్తూరిబా జూనియర్ కళాశాలకు వెళ్లగా.. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎమ్మెల్యే సునీతకు ఆత్మీయ స్వాగతం పలికారు. అక్కడ 2కోట్ల 12లక్షల రూపాయల ఏ.డబ్ల్యూ.పీ నిధులతో నిర్మించిన భవనాలను ప్రారంభించారు. కళాశాల నూతన భవనాలను పరిశీలిస్తూ.. అక్కడున్న సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం భోజనశాలను సందర్శించి భోజనం రుచి, నాణ్యతను చూశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో అనేక చోట్ల వసతి గృహాల నిర్మాణం జరుగుతున్నప్పటికీ ముందుగా పూర్తి చేసింది మాత్రం మనమేనన్నారు. ఆత్మకూరులో ప్రారంభమైన వసతి గృహం.. కూటమి ప్రభుత్వంలో తొలి భవనంగా నిలిచిందన్నారు. విద్యాసంస్థల్లో ఏ పని జరిగినా నాణ్యతగా ఉండాలన్నదే మంత్రి నారా లోకేష్ లక్ష్యం అన్నారు. విద్య అయినా, భవనాలైనా, భోజనమైనా ఏదైనా సరే క్వాలిటీ ముఖ్యమన్నారు. పిల్లలు ఇబ్బంది పడకూడదని సోలార్ హీటర్స్ కూడా పెట్టించారన్నారు. దొడ్డు బియ్యం స్థానంలో సన్న బియ్యం తీసుకొచ్చారన్నారు. ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పిస్తోందని.. దీనిని సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణగా ఉండాలని సూచించారు. జూనియర్ కళాశాల వయసులో పిల్లల మనసు పక్కదారి పట్టించే అవకాశాలు ఉంటాయని.. ఇలాంటి వాటి పట్ల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలన్నారు. మరోవైపు పాఠశాలలో రాజకీయాలకు తావు లేదని.. ఎవరైనా సరే ఇక్కడ రాజకీయ కార్యక్రమాలు, ప్రసంగాలు ఉండకూడదన్నారు. కూటమి ప్రభుత్వంలో మంత్రి నారా లోకేష్ ఎంత ప్రతిష్టాత్మకంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ వంటి మహానీయుల ఫోటోలతో వాటిని పంపిణీ చేస్తున్నారన్నారు. 22వ తేదీ నుంచి డోనర్ యాప్ ద్వారా పూర్వ విద్యార్థులు, ప్రముఖులు, రాజకీయ నేతల నుంచి పాఠశాల అభివృద్ధికి విరాళాల సేకరణ చేపట్టినట్టు తెలిపారు. పాఠశాలకు సాయం చేస్తే.. ఐటీ మినహాయింపు కూడా ఉంటుందన్నారు. ఆత్మకూరు మండలలో ఈ రెండేళ్లలోనే సుమారుగా 60 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని.. ఇందులో రోడ్లు, పలు భవనాలు, కాంపౌండ్ వాల్స్ నిర్మాణం ఉందన్నారు. ముఖ్యంగా 3కోట్ల 27లక్షలతో మదిగుబ్బ – పి.కొత్తపల్లి రోడ్డు, 2కోట్ల 19లక్షలతో ఆత్మకూరు--కురాకులపల్లి రోడ్డు, 35 కోట్లతో తాగునీటి కొరకు సీపీడబ్ల్యూఎస్ పథకం కింద పనులు, 6కోట్ల 60లక్షలతో గొరిదిండ్ల, తోపుదుర్తి 33/11 కేవీ సబ్ స్టేషన్లు నిర్మాణం చేసినట్టు వివరించారు. ప్రజా సమస్యల పరిష్కారంపై ఎమ్మెల్యే సునీత ఫోకస్ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎమ్మెల్యే పరిటాల సునీత ముందుకు సాగుతున్నారు. ఆత్మకూరు ఎంపీడీఓ కార్యాలయంలో ఆమె ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలతో అర్జీలు స్వీకరించారు. వారి సమస్యలను ఓపిగ్గా వింటూ .. కొన్నింటిని తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ఇందులో ప్రధానంగా రెవెన్యూ, పింఛన్లు, కమ్యూనిటీ భవనాలు, గ్రామ పంచాయతీలకు సంబంధించినవి ఉన్నాయి. ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్జీకి కచ్చితమైన పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా రెవెన్యూ విషయాల మీద బాధితులకు స్పష్టతనివ్వాలన్నారు. ఎవర్నీ పదే పదే కార్యాలయాల చుట్టూ తిప్పించుకోవద్దని ఎమ్మెల్యే సునీత సూచించారు

## రోడ్డు ప్రమాదంలో మరణించిన కార్యకర్త కుటుంబానికి అండగా టిడిపి



రాప్తాడు, జూలై 17 (అనంత ప్రభ)
రాప్తాడు నియోజకవర్గం ముక్తాపురంవాసి రోడ్డు ప్రమాదంలో మరణించిన పార్టీ కార్యకర్త కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా నిలిచింది. కనగానపల్లి మండలం ముక్తాపురం పంచాయతీ పర్వతదేవరపల్లి గ్రామానికి చెందిన బాబు సాహెబ్ షేక్ 2 నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించారు. గ్రామ సమీపంలోని జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ బాబు సాహెబ్ మరణించారు. బాబు సాహెబ్ యుక్త వయసు నుంచి తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా ఉన్నారు. ఆయనకు పార్టీ సభ్యత్వం ఉన్న విషయాన్ని ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఎమ్మెల్యే ప్రమాద బీమా కోసం దరఖాస్తు చేయించారు. పార్టీ అధిష్టానం ఐదు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ మంజూరు చేయించింది. అనంతపురం క్యాంప్ కార్యాలయంలో బాబు సాహెబ్ భార్య రహీంబికి ఎమ్మెల్యే సునీత ప్రమాద బీమా పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ, మండల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీతతో పాటు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ కు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఒక పార్టీ కార్యకర్తకు ఇంతగా అండగా నిలబడే ఏకైక పార్టీ ఒక తెలుగుదేశం మాత్రమేనని ఎమ్మెల్యే సునీత అన్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ చొరవతోనే ఇలా కార్యకర్తలకు సాయం అందుతోందన్నారు..

## యాడికి కాలువ పనులు వేగవంతం



యాడికి, జూలై 17 (అనంత ప్రభ)

తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు యాడికి కాలువలో చేపట్టిన కంప చెట్ల తొలగింపు, పూడిక తీత పనులు నిరంతరంగా కొనసాగుతున్నాయి. కాలువలో పేరుకుపోయిన పూడిక, కంప చెట్లను తొలగించడంతో నీటి ప్రవాహానికి ఆటంకాలు తొలగనున్నాయని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం మాజీ ఎంపిపి వేలూరు రంగయ్య, టీడీపీ సీనియర్ నాయకుడు గొర్తి రుద్రమనాయుడు పనులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కాలువ పనులను వేగవంతంగా, నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. కాలువ పునరుద్ధరణతో రైతులకు ప్రయోజనం చేకూరడంతో పాటు సాగునీటి సరఫరా మరింత మెరుగుపడుతుందని వారు తెలిపారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోందని పేర్కొన్నారు.

## ఉపాధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎంపీడీవో



యాడికి, జూలై 17 (అనంత ప్రభ)

యాడికి మండలం వేములపాడు గ్రామంలో

విబిజి రామ్ జి పనులను మండల ఎంపీడీవో వీరరాజు శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనులు జరుగుతున్న ప్రాంతాలను సందర్శించి కూలీలతో మాట్లాడిన ఆయన, ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి అవకాశాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పనులను నిబంధనల మేరకు నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. కూలీల హాజరు నమోదు, పనుల పురోగతి, పనిస్థలాల్లో కల్పిస్తున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. ఉపాధి పనుల ద్వారా గ్రామాభివృద్ధితో పాటు గ్రామీణ కూలీలకు ఆర్థిక భరోసా లభిస్తుందని ఎంపీడీవో పేర్కొన్నారు. ఈ తనిఖీలో ఏపీవో మద్దిలేటి, ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధి హామీ సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు

## అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం



యాడికి, జూలై 17 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే వృద్ధాశ్రమంలో శుక్రవారం ఉక్కిసల హరికృష్ణ తన 30వ పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్నేహితులతో, కుటుంబ సభ్యులతో ఆర్భాటంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించకుండా, వృద్ధుల ఆశీస్సులు పొందాలనే సంకల్పంతో ఆశ్రమంలోని వృద్ధులు, నిరాశ్రయులకు ప్రత్యేకంగా భోజనాలు సిద్ధం చేయించి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్‌తో పాటు ఆశ్రమంలోని వృద్ధులు హరికృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, సేవాభావంతో అన్నదానం నిర్వహించిన ఆయన కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## డెంగ్యూ, మలేరియా నివారణకు ఫ్రైడే డ్రైడే పాటించాలి



యాడికి, జూలై 17 (అనంత ప్రభ)

డెంగ్యూ, మలేరియా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టేందుకు ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని తప్పనిసరిగా పాటించాలని తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు సూచించారు. జిల్లా మలేరియా అధికారి డి ఓబులు ఆదేశాల మేరకు రాయలచెరువు పీహెచ్‌సీ వైద్యాధికారులు డాక్టర్ దేవరాజన్, డాక్టర్ అప్పయ్య ఆధ్వర్యంలో వేములపాడులో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇళ్లలో నిల్వ నీటిని పరిశీలించి లార్వా నిర్మూలన చేపట్టడంతో పాటు జ్వర సర్వే నిర్వహించారు. అనంతరం ర్యాలీ నిర్వహించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, నీరు నిల్వ లేకుండా చూడడం ద్వారా డెంగ్యూ నివారించవచ్చని వివరించారు. జ్వరం వచ్చిన ప్రతి ఒక్కరికీ రక్తపూత పరీక్షలు నిర్వహించాలని ఎంపీహెచ్ఏ(ఎఫ్) సబితారాణికి సూచించారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్త ధనలక్ష్మి, గ్రామస్తులు పాల్గొన్నారు

## 1008 కలశాలతో శ్రీ పెద్దమ్మ తల్లికి జలాభిషేకము



యాడికి, జూలై 17 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయంలో ఆషాఢ మాసం తొలి శుక్రవారం సందర్భంగా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. సకాలంలో వర్షాలు కురవాలని కోరుతూ తెల్లవారుజామున 4 గంటలకే ఆలయ అభివృద్ధి కమిటీ మహిళలు 1008 కలశాలతో జలాభిషేకం నిర్వహించారు. అనంతరం పంచామృతాభిషేకం చేసి, వివిధ రకాల పూలతో అమ్మవారిని సుందరంగా అలంకరించారు. మామిడి ఆకులు, వేపమండలతో ఆలయాన్ని శోభాయమానంగా తీర్చిదిద్దారు. ఖడ్గమాల సమర్పణ, మహా మంగళహారతితో పూజలు వైభవంగా ముగిశాయి. సాయంత్రం 4 గంటలకు శ్రీ లక్ష్మీ భూదేవి సమేత చెన్నకేశవ స్వామి దేవస్థానం నుంచి ప్రతి ఏడాది నిర్వహించే పుట్టింటి సారె కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. వంద రకాల పిండి వంటలు, పూలు, పండ్లతో కూడిన సారెను పాత పోలీస్ స్టేషన్, ఆర్యవైశ్య మెయిన్ బజార్ మీదుగా దాదాపు 300 మంది మహిళలు, పురుషులు శోభాయాత్రగా తీసుకువచ్చి పెద్దమ్మ తల్లికి సమర్పించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలన్నింటినీ యాడికి పెద్దమ్మ తల్లి ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

## యాడికికి క్రీడా కీర్తి తెచ్చిన విజన్ విద్యార్థులు




యాడికి, జూలై 17 (అనంత ప్రభ)

అమరావతి ఛాంపియన్స్ కప్ 2026 క్రీడా పోటీల్లో యాడికిలోని విజన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు మరోసారి తమ ప్రతిభను చాటుతూ జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఈ క్రీడా పోటీల్లో భాగంగా తాడిపత్రిలోని అరబిందో పాఠశాల మైదానంలో జరిగిన ఎంపిక పోటీల్లో పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు జిల్లా జట్టుకు ఎంపికై పాఠశాలకు, యాడికి మండలానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారు.

అండర్ 17 కబడ్డీ విభాగంలో శ్రీరంగ, మణి కిషోర్ (10వ తరగతి) జిల్లా జట్టులో స్థానం సంపాదించగా, అండర్ 17 యోగా విభాగంలో ఎన్. శ్రీకర్ (9వ తరగతి), ఎన్. వెంకట్ (10వ తరగతి) తమ ప్రతిభతో జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థుల కృషి, క్రమశిక్షణకు ఇది నిదర్శనమని పాఠశాల ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ విశ్వనాథ్ మాట్లాడుతూ విద్యార్థులు జిల్లా స్థాయిలోనూ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయికి ఎంపికై పాఠశాలతో పాటు యాడికి మండలానికి మరింత పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విజయంలో శ్రమించిన ఉపాధ్యాయులు అమర్, శేఖర్, కోటితో పాటు వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రసాద్‌ను అభినందించారు. జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఘనంగా అభినందిస్తూ, రానున్న పోటీల్లోనూ విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు.

## కడదరకుంట అంగన్వాడి సిబ్బందికి షోకాజ్ నోటీలు



కూడేరు, జూలై 17 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని కడదరకుంట అంగన్వాడి కేంద్రం-1,2 లను శుక్రవారం రోజున ఏపీ ఫుడ్ కమిషన్ సభ్యులు లక్ష్మిరెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏపీ ఫుడ్ కమిషన్ సభ్యులు లక్ష్మీరెడ్డి మాట్లాడుతూ కూడేరు మండలంలోని కడదరకుంట అంగన్వాడీ కేంద్రంలో జూలై 3,వ తేదీ నుంచి నేటి వరకు చిన్నారులకు కోడిగుడ్లు ఇవ్వకుండా చిన్నపిల్లల భవిష్యత్తును అన్యాయం చేస్తున్నారని అంగన్వాడీ సిబ్బందిపై ఏపీ ఫుడ్ కమిషన్ సభ్యులు లక్ష్మిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాగే పునరావృతం అయితే మాత్రం సంబంధిత సూపర్వైజర్, సిడిపిఓ బాధ్యులు కావాల్సి వస్తుందని ఫుడ్ కమిషన్ సభ్యులు లక్ష్మిరెడ్డి హెచ్చరించినట్టు తెలుస్తోంది. అయితే మాత్రం అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు మెనూ ప్రకారం తప్పకుండా కోడిగుడ్లు ఇవ్వాలని ఏపీ ఫుడ్ కమిషన్ సభ్యులు లక్ష్మిరెడ్డి పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చిన్నపిల్లల భవిష్యత్తు కోసం అధిక నిధులు ఖర్చు చేస్తూ చిన్నారుల సంక్షేమానికి కృషి చేస్తుంటే కూడేరు మండలం పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు సక్రమంగా పౌష్టికాహారం ఇవ్వక తూతూ మంత్రంగా అంగన్వాడీ కేంద్రాలు నిర్వహిస్తుంటే మరి సిడిపిఓగాని సూపర్వైజర్ గానీ రికార్డులు తనిఖీ చేయకుండా కాలయాపన కోసం పనిచేస్తున్నట్లుగా ఉందని సిడిపిఓ సూపర్వైజర్ పై ఏపీ ఫుడ్ కమిషన్ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు విశ్వసనీయ సమాచారం మేరకు తెలుస్తుంది. ఇకనైనా పద్ధతి మార్చుకొని చిన్నారులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం ఇవ్వాలని వారికి సూచించారు. ఈ సందర్భంగా ఏపీ ఫుడ్ కమిషన్ సభ్యులు లక్ష్మిరెడ్డి కడదరకుంట అంగన్వాడి సిబ్బందికి వెంటనే షోకాజ్ నోటిస్ జారీ చేయాలని ఐసిడిఎస్ ఉన్నత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ శోభారాణి, ఐసిడిఎస్ పిడి సాహిదా బేగం, పౌరసరఫరాల డిఎం రమేష్ రెడ్డి, సోషల్ వెల్ఫేర్ డిడి రాజేశ్వరమ్మ, బీసీ వెల్ఫేర్ డిడి కుశుబు కొఠారి, ఫుడ్ సేఫ్టీ అధికారి తస్లీమ్, తదితర అధికారులు పాల్గొన్నారు

## గదుల్లేవు... వసతుల్లేవు... విద్య ఎలా? 300 మంది విద్యార్థులకు మూడే తరగతి గదులు




ఆదోని, జూలై 17 (అనంత ప్రభ)

ఆదోని మండలం హనవలు గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కనీస మౌలిక వసతుల కొరతతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సుమారు 300 మంది విద్యార్థులు చదువుతున్న ఈ పాఠశాలలో కేవలం మూడు తరగతి గదులు మాత్రమే ఉండటంతో బోధన సక్రమంగా సాగడం లేదని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఏడాది పదో తరగతి ఫలితాల్లో 90 శాతానికి పైగా ఉత్తీర్ణత సాధిస్తూ మంచి ఫలితాలు నమోదు చేస్తున్నప్పటికీ, విద్యార్థులకు అవసరమైన కనీస సౌకర్యాలు లేకపోవడం విచారకరమని గ్రామస్తులు అంటున్నారు. బాలికలకు ప్రత్యేక మరుగుదొడ్లు లేకపోవడంతో పాటు మరుగుదొడ్లు వినియోగించుకోవడానికి, మధ్యాహ్న భోజనం చేసేందుకు విద్యార్థులు సుమారు అర కిలోమీటరు దూరం వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. పాఠశాలకు సొంత ఆటస్థలం లేకపోవడంతో విద్యార్థులు క్రీడలకు దూరమవుతున్నారు. వాచ్‌మన్ లేకపోవడంతో పాఠశాల భద్రత కూడా ప్రశ్నార్థకంగా మారిందని గ్రామస్తులు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం, మౌలిక వసతుల కల్పనపైనా ప్రత్యేక దృష్టి సారించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. హనవలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు వెంటనే అదనపు తరగతి గదులు, బాలికలకు ప్రత్యేక మరుగుదొడ్లు, సొంత ఆటస్థలం, వాచ్‌మన్ తదితర మౌలిక సదుపాయాలను కల్పించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని గ్రామస్తులు, తల్లిదండ్రులు, విద్యార్థులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద గోపాలరావు, పాఠశాల కమిటీ చైర్మన్ తిమ్మప్ప, విద్యార్థిని లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## రేపు (18-07-2026, శనివారం) మంత్రి శ్రీమతి సవితమ్మ పర్యటన వివరాలు



పెనుకొండ, జూలై 17 (అనంత ప్రభ)

ఉదయం 10:00 గంటలకు: రొద్దం మండల కేంద్రంలో, బెల్ కంపెనీ వారి సి ఎస్ ఆర్ నిధులు రూ. 6 కోట్లతో నిర్మించనున్న ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణానికి మంత్రి శ్రీమతి సవితమ్మ గారు భూమిపూజ నిర్వహిస్తారు.

కావున, పెనుకొండ నియోజకవర్గంలోని కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాము.

మధ్యాహ్నం 03:00 గంటల నుండి సాయంత్రం 06:00 గంటల వరకు: పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు మంత్రి శ్రీమతి సవితమ్మ గారు అందుబాటులో ఉంటారు.

## కరుణించిన వరుణుడు



యాడికి, జూలై 17 (అనంత ప్రభ)

యాడికి మండలంలో గత కొన్ని రోజులుగా వర్షాలు కురవకపోవడంతో పంటలు ఎండుముఖం పట్టాయి. దీంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. వర్షాలు కురవాలని కోరుతూ గ్రామ పెద్దలు, రైతులు, గ్రామస్తుల సహకారంతో మండల కేంద్రంలోని శ్రీ శివలక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానంలో 72 గంటల పాటు నిర్విరామ భజన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. భజన కార్యక్రమాలు రెండో రోజుకు చేరుకున్న వేళ మండలంలోని పలు ప్రాంతాల్లో ఓ మోస్తరు వర్షం కురవడంతో రైతుల్లో ఆనందం వెల్లివిరిసింది. వర్షం కోసం చేసిన ప్రార్థనలు ఫలించి వరుణుడు కరుణించాడంటూ భక్తులు, రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ వర్షంతో పంటలకు కొంత ఊరట లభిస్తుందని, రానున్న రోజుల్లో మరింత విస్తారంగా వర్షాలు కురవాలని రైతులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా భజనల్లో పెద్ద సంఖ్యలో రైతులు, గ్రామస్తులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు

## శింగనమల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం



శింగనమల, జూలై 17 (అనంత ప్రభ)

శింగనమల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ . ఈ సందర్భంగా మండలంలోని చిన్న జల పురం గ్రామంలో సమస్యలపైన, ప్రజలు పలు సమస్యలపై అర్జీలు ఇవ్వగా, సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సుధాకర్

## శ్రీమతి ఉషాశ్రీ చరణ్ కి జన్మదిన శుభాకాంక్షలు



మడకశిర, జులై 17 (అనంత ప్రభ)

మాజీ మంత్రివర్యులు , శ్రీ సత్యసాయి జిల్లా పార్టీ అధ్యక్షులు శ్రీమతి ఉషాశ్రీ చరణ్ ని వారి నివాసంలో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ మరియు గ్రేటర్ రాయలసీమ జలాశయాల టాస్క్ ఫోర్స్ కమిటీ సత్యసాయి జిల్లా కో ఆర్డినేటర్ మరియు బిసి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు హెచ్ కె ఆర్ డెవలపర్స్ అధినేత శ్రీ హలుకూరు కాంతరాజు గారు మరియు వారి అనుచరులు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయటం జరిగింది . ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు మేడమ్ గారికి గజమాలతో సత్కరించి జన్మదిన శుభాకంక్షలు తెలియజేయటం జరిగింది







## వీటిని రాస్తే దోమలు కుట్టవట..



లైట్ కలర్ డ్రెస్సెస్..

మీరు గమనించారా.. డార్క్ కలర్స్ డ్రెస్సెస్ వేసుకుంటే దోమలు ఎక్కువ కుడతాయి. అలా కాకుండా ఉండేందుకు లైట్ కలర్ బట్టలు వేసుకోవాలి.

నిండుగా బట్టలు వేసుకోవడం..

చర్మం కనిపించేలా బట్టలు వేసుకుంటే దోమలు కుడతాయి. అందుకే నిండుగా కవర్ అయ్యేలా బట్టలు వేసుకోండి. దీని వల్ల దోమలు కుట్టకుండా తప్పించుకోవచ్చు.

గాలి వీచే చోట్ల ఉండడం..

గాలికి దోమలు చాలా వరకూ ఉండవు. కాబట్టి, మీరు గాలి ఎక్కువగా ఉండే స్థలంలో ఉండండి. దీంతో దోమలు మిమ్మల్ని ఎక్కువగా కుట్టవు. మీ చుట్టు కూడా ఉండవు.

ఇంటి చుట్టు పక్కల ఉండే చెత్తని క్లీన్ చేయాలి. గడ్డిని తీసేయాలి. ఇందులోనే ఎక్కువగా దోమలు ఉంటాయి. వీటిని క్లీన్ చేయడం వల్ల దోమలు కుట్టకుండా తప్పించుకోవచ్చు.

## పెసరపప్పు - సొరకాయతో క్రిస్పీ దోశె, పిల్లలకు బెస్ట్ బ్రేక్‌ఫాస్ట్



దోశె, ఇడ్లీ, వడ...ఇవే బ్రేక్ ఫాస్ట్‌లు తిని తిని బోరు కొట్టిందా? అయితే ఇలా పెసర, సొరకాయ దోశెలు వేసుకుని తినండి. కొబ్బరి చట్నీతో ఈ దోశెను తింటే రుచి మామూలుగా ఉండదు. ఆరోగ్యానికి పెసర్లు, సొరకాయ... రెండూ మేలే చేస్తుంది. కాబట్టి వీటిని తినడం వల్ల అంతా ఆరోగ్యమే.

కావాల్సిన పదార్థాలు
పెసర పప్పు – ఒక కప్పు
సొరకాయ ముక్కలు – ఒక కప్పు
బియ్యప్పిండి – ఒక స్పూను
అల్లం ముక్క – చిన్నది
పచ్చిమిర్చి – రెండు
కొత్తిమీర – ఒక కట్ట
నూనె – రెండు టేబుల్ స్పూన్లు
ఉప్పు – రుచికి సరిపడా

తయారీ ఇలా
1. పెసర పప్పు ముందు రోజు రాత్రే నానబెట్టుకోవాలి.
2. ఉదయం మిక్సీలో పెసరపప్పు, అల్లం, పచ్చిమిర్చి వేసి మెత్తగా రుబ్బుకోవాలి.
3. ఆ మిశ్రమం మరీ జారుగా కాకుండా గట్టిగా రుబ్బుకోవాలి.
4. సొరకాయ ముక్కలను కూడా మిక్సీలో వేసి మెత్తగా రుబ్బుకోవాలి.
5. ఆ సొరకాయ పిండిని పెసరపప్పు మిశ్రమంలో కలుపుకోవాలి.
6. అందులో కొత్తిమీర తరుగు, బియ్యప్పిండి, ఉప్పు కలుపుకోవాలి.
7. పిండి మరీ గట్టిగా ఉండే కాస్త నీళ్లు కలుపుకోవచ్చు.
8. స్టవ్ పై పెనం పెట్టి నూనె వేసుకోవాలి. పిండిని దోశెలా వేసుకోవాలి.
9. రెండు వైపులా కాల్చుకుని కొబ్బరి చట్నీతో తింటే ఆ టేస్టే వేరు.

పెసరపప్పు తినడం వల్ల బరువు పెరగరు. కాబట్టి పెసరట్టును తరచూ చేసుకుని తింటే మంచిది. పెసరట్టు తినడం వల్ల త్వరగా పొట్ట నిండిన ఫీలింగ్ వస్తుంది. తద్వారా ఎక్కువ తినకుండా కంట్రోల్ చేసుకోవచ్చు. పెసరపప్పులో పొటాషియం, ఐరన్ అధికంగా ఉంటాయి. అందువల్ల రక్తహీనత సమస్య రాకుండా ఉంటుంది. అంతే కాదు పెసర్లు అధిక రక్తపోటు బారిన పడకుండా కాపాడతాయి. కండరాల తిమ్మిరి, నొప్పులను తగ్గించడంలో ఇవి ముందుంటాయి. వీటిలో మెగ్నీషియం, రాగి, ఫోలేట్, ఫైబర్, విటమిన్ బి6 వంటి ఆవశ్యక పోషకాలు ఉంటాయి.

సొరకాయ తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. కాల్షియం, విటమిన్ సి, ఫాస్పరస్, బి కాంప్లెక్స్ అధికంగా ఉంటుంది. సొరకాయ తినడం వల్ల శరీరానికి చలువ చేస్తుంది. కాబట్టి సొరకాయ దోశె వేసవిలో తినడం వల్ల శరీరానికి చల్లదనం వస్తుంది. సొరకాయల్లో పీచు పదార్థం అధికంగా ఉంటుంది. దీన్ని తినడం వల్ల మలబద్ధకం సమస్య తగ్గుతుంది. ఆయుర్వేదం చెప్పిన ప్రకారం సొరకాయ, పెరుగు కలిపి తింటే ఎంతో ఆరోగ్యం. సొరకాయ తినడం వల్ల శరీరానికి అందే కేలరీలు చాలా తక్కువ. కాబట్టి బరువు పెరుగుతామన్న భయం అవసరం లేదు. మూత్రాశయ ఇన్ఫెక్షన్ సమస్య ఉన్న వారికి సొరకాయ చాలా మేలు చేస్తుంది. ఇది తినడం వల్ల దాహాన్ని తగ్గిస్తుంది.

## పెసరపప్పు - సొరకాయతో క్రిస్పీ దోశె, పిల్లలకు బెస్ట్ బ్రేక్‌ఫాస్ట్



క్యాబేజీతో చేసే వంటలు చాలా తక్కువ. కూర, వేపుడు, మంచురియా మాత్రమే చేస్తారనుకుంటాం కానీ వాటితో వడలు కూడా చేసుకోవచ్చు. పిల్లలకు, పెద్దలకు నచ్చే స్నాక్ రెసిపీ. ఒకసారి చేసుకుంటే మళ్లీ తినాలనిపిస్తుంది.వీటిని చేయడం పెద్ద కష్టమేం కాదు.

కావాల్సిన పదార్థాలు ,క్యాబేజీ తరుగు – ముప్పావు కప్పు
మినపప్పు – అర కప్పు, కొత్తిమీర తరుగు – పావు కప్పు
పచ్చిమిర్చి – ఒకటి, ఉప్పు –రుచికి సరిపడా
నీళ్లు – తగినన్ని, నూనె – డీప్ ఫ్రై చేయడానికి సరిపడా
పచ్చి బఠానీ – పావు కప్పు, ఉల్లిపాయ – ఒకటి

తయారీ ఇలా
1. మినపప్పు నాలుగ్గంటలు నానబెట్టి రుబ్బుకోవాలి. నీరు ఎక్కువగా వేయకుండా చిక్కగా రుబ్బుకోవాలి.
2. క్యాబేజీ సన్నగా తరుక్కోవాలి. పచ్చి బఠానీలు ఉడకబెట్టాలి.
3. పచ్చిబఠానీలను మెత్తగా చేత్తో నలిపేయాలి.
4. మినపప్పు రుబ్బును గిన్నెలో వేసి అందులో పచ్చిబఠానీల పేస్టు, క్యాబేజీ తరుగు, ఉల్లిపాయల తరుగు, పచ్చిమిర్చి తరుగు వేసి కలపాలి.
5. అందులో ఉప్పు, కొత్తిమీర వేసి బాగా కలపాలి.
6. కళాయిలో నూనె వేసి వేడెక్కనివ్వాలి.
7. రుబ్బును వడల్లా నూనెలో వేయించుకుంటే క్యాబేజీ వడలు రెడీ అయిపోతాయి.
8. నూనెను పీల్చే కాగితంపై వాటిని వేస్తే వడల్లో ఉన్న నూనెను పీల్చేస్తాయి.

క్యాబేజీ ఉపయోగాలు...
క్యాబేజీ వాసన చాలా మందికి నచ్చదు. కానీ అది పోషకాల పుట్ట. ఇందులో కాల్షియం, అయోడిన్, పొటాషియం, సల్ఫర్, ఫాస్పరస్, ఐరన్ వంటి పోషకాలు ఉంటాయి. విటమిన్ల విషయానికి వస్తే ఎ, బి, సి , ఇ, కెతో పాటూ ఫోలిక్ యాసిడ్లు లభిస్తాయి. ఈ కూర తినడం వల్ల బరువు పెరగరు. క్యాలరీలు చాలా తక్కువగా లభిస్తాయి. దీనిలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ శక్తి అధికం. క్యాబేజీని తరచూ తినడం వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశం తగ్గుతుంది. మహిళలు దీన్ని తినడం రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశం తగ్గుతుంది. అయితే అధికంగా తింటే మాత్రం సమస్యలు వస్తాయి. ఆడవారిలో థైరాయిడ్ వచ్చే ప్రమాదం ఉంది. అందుకే వారానికి రెండు మూడు సార్లు కన్నా ఎక్కువ తినకూడదు. గుండెజబ్బులు, స్ట్రోక్ వచ్చే అవకాశాన్ని, చర్మ సంబంధిత సమస్యల్ని, అల్సర్లను తగ్గించే లక్షణం ఉంది. దీనిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. దీనితో చేసిన వంటలు తినడం వల్ల రోగనిరోధక వ్యవస్థ మెరుగుపడుతుంది. చైనీయులు క్యాబేజీ రసాన్ని ఔషధాల్లో వాడతారు. పచ్చి క్యాబేజీ రసాన్ని తాగినా ఎంతో మేలు జరుగుతుంది. క్యాబేజీని పచ్చిగా కూడా తినగం, ఫాస్ట్ ఫుడ్‌లలో పచ్చిగానే చల్లుతారు. రైస్‌కు ఇవి ఎంతో రుచిని ఇస్తాయి. ఇక టమోటా వేసి వండే క్యాబేజీ కూర,క్యాబేజీ వేపుడు చాలా రుచిగా ఉంటాయి. పిల్లలకు దీన్ని కనీసం వారానికి రెండు సార్లు పెట్టడం వల్ల చాలా మేలు జరుగుతుంది.

## మటన్ మెత్తగా, త్వరగా ఉడకాలంటే.. ఈ టిప్స్ ఫాలో అవ్వండి..!



అల్లం..

మటన్ ఉడికించేప్పుడు దానిలో అల్లం తురిమి/ అల్లం పేస్ట్ వేయండి. ఇలా చేస్తే.. మటన్ తర్వగా ఉడుకుతుంది. అల్లంలోని ప్రొటియోల్కెటి ఎంజైమ్స్ కారణంగా.. మటన్ మెత్తగా, త్వరగా ఉండుకుతుంది. మటన్ కూరలో సాధారణంగా అల్లంవెల్లుల్లి పేస్ట్ వేస్తూ ఉంటాం. కానీ ముందు అల్లం తురము వేసి మాంసం ఉడికిన తర్వాత అల్లం వెల్లుల్లి పేస్ట్ వేయండి.

బొప్పాయి..

మటన్ ఉడికేప్పుడు.. బొప్పాయి ముక్కలు వేసినా త్వరగా, మెత్తగా ఉండుకుతుంది. కుక్కర్‌లో మటన్ ఉడికించేప్పుడు.. పచ్చి బొప్పాయి ముక్క వేసి మూత పెట్టండి. ఇలా చేస్తే మాంసం మెత్తగా ఉడకడమే కాదు, మృదువుగానూ ఉంటుంది. బొప్పాయిలోని పెపైన్ అనే ఎంజైమ్ మాంసంలోని బంధాలు విడిగొడుతుంది. బొప్పాయిలోని ఎంజ్కెమ్స్ మటన్ తొందరగా ఉడకడానికి సహాయపడతాయి. బొప్పాయి ఎక్కువగా వేయవద్దు.. ఇలా చేస్తే కర్రీ టేస్ట్ మారిపోతుంది.

పెరగుతో మారినేట్ చేయండి..

మటన్ వండటానికి ఒక గంట ముందు.. మాంసాన్ని పెరుగులో మారినేట్ చేయండి. ఇలా మాంసాన్ని పెరుగులో గంటసేపు నానబెటితే త్వరగా ఉడుకుతుంది

## ఇంట్లోనే ఈజీగా పీల్ ఆఫ్ మాస్క్ తయారు చేసుకోండిలా..!

చాలామంది అమ్మాయిలు.. వాళ్ల బ్యూటీ కేర్‌లో పీల్ – ఆఫ్ మాస్క్‌లు వాడుతూ ఉంటారు. పీల్ – ఆఫ్ మాస్క్‌లు చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేస్తాయి. ఇవి డెడ్ సెల్స్‌ను తొలగించి, చర్మ రంధ్రాలను అన్‌లాగ్ చేయడంలో సహాయపడతాయి. చర్మం నుంచి మురికి, నూనె, ఇతర మలినాలను తొలగించి రిఫ్రెష్‌గా మారుస్తుంది. మొటిమలు, మొటిమల మచ్చలను తొలగిస్తాయి. పీల్–ఆఫ్ మాస్క్‌లను తరచుగా వాడితే.. చర్మం మృదువుగా, కోమలంగా మారుతుంది. ముడతలు, గీతలు కూడా మాయం అవుతాయి. అయితే, చాలామంది మార్కెట్లో తొరికే పీల్ – ఆఫ్ మాస్క్‌లను ఎక్కువగా వాడుతూ ఉంటారు. మన ఇంట్లో దొరికే సహజ పదార్థాలతో.. పీల్ – ఆఫ్ మాస్కాలను సులభంగా తయారు చేసుకోవచ్చు.

చార్కోల్ పీల్ – ఆప్ మాస్క్..

మీ సౌంద్య సంరక్షణలో చార్కోల్ అద్భుతం చేస్తుందనే చెప్పాలి. ఇది చర్మం నుంచి టాక్సిన్స్‌ను బయటకు పంపుతుంది. చర్మ రంధ్రాలను లోతుగా శుభ్రపరుస్తుంది. పోర్స్ బిగించి, చర్మం యవ్వనంగా కనిపించేలా చేస్తుంది. చర్మాన్ని కాంతివంతంగా మారుసుతుంది. చార్కోల్ పీల్ – ఆప్ మాస్క్‌ను తయారు చేయడానికి.. ఒక టేబుల్ స్పూన్ యాక్టివేటెడ్ చార్‌కోల్ పౌడర్, ఒక టేబుల్ స్పూన్ బెంటోనైట్ క్లే, ఒక టేబుల్ స్పూన్ అన్ ఫ్లేవర్డ్ జెలటిన్‌ను ఒక గిన్నెలో తీసుకుని మిక్స్ చేయండి. దీనిలో ఒక టేబుల్ స్పూన్ నీళ్ళు వేసి పేస్ట్‌లా చేయాలి. దీన్ని మీ ముఖానికి ప్యాక్‌లా అప్లై చేయండి. ఇది 15 నుంచి 20 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత దీన్ని మెల్లగా తొలగించండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. మీ ముఖం ప్రకాశవంతంగా మారుతుంది.

ఎగ్ వైట్ పీల్ – ఆఫ్ మాస్క్..

ఎగ్ వైట్‌లో ప్రోటీన్ మెండుగా ఉంటుంది. ఇది చర్మాన్ని బిగుతుగా ఉంచుతుంది, మొటిమలు, మొటిమల మచ్చలను దూరం చేస్తుంది. మొటిమల సమస్యతో బాధపడే వారికి ఈ పీల్ – ఆఫ్ మాస్క్ ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. దీన్ని తయారు చేయడానికి.. గుడ్డు తెల్లసొనను.. నురుగులా అయ్యేవరకు బీట్ చేయండి. దీన్ని మీ ముఖానికి అప్లై చేసి.. 10–15 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత దాన్ని పీల్ చేయండి.

కాఫీ పీల్ – ఆఫ్ మాస్క్..

కాఫీలో యాంటీఆక్సిడెంట్ గుణాలు మెండుగా ఉంటాయి. ఇది వృద్ధాప్యా ఛాయలను నిరోధిస్తుంది, వాపును తగ్గిస్తుంది, చర్మాన్ని ప్రకాశవంతం చేస్తుంది. కాఫీ పీల్–ఆఫ్ మాస్క్‌ను తయారు చేయడానికి, ఒక టేబుల్ స్పూన్ కాఫీ పొడిలో, ఒక టేబుల్ స్పూన్ తేనెను, అన్ ఫ్లేవర్డ్ జెలటిన్ మిక్స్ చేయండి. దానిలో ఒక టేబుల్ స్పూన్ నీళ్ళు వేసి మెత్తగా పేస్ట్ అయ్యేవరకు కలపాలి. దీన్ని మీ ముఖానికి అప్లై చేసి.. 15 నుంచి 20 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఈ తర్వాత పీల్ ఆఫ్ చేయండి. ఈ మాస్క్ మీ చర్మాన్ని మృదువుగా, రిఫ్లేష్‌గా ఉంచడమే కాకుండా.. ముతలు, గీతలను తగ్గిస్తుంది.

కీరా పీల్ – ఆఫ్ మాస్క్..

వేసవి అధిక ఉష్ణోగ్రతల నుంచి చర్మాన్ని రక్షించడానికి.. కీరా పీల్ ఆఫ్ మాస్క్ బెస్ట్ అని చెప్పొచ్చు. కీరా శీతలీకరణ గుణాలు మెండుగా ఉంటాయి, ఇది వడదెబ్బ తగిలిన చర్మాన్ని శాంతపరుస్తుంది, మంట, ఎరుపును దూరం చేస్తుంది. కీరా పీల్ – ఆఫ్ మాస్క్ తయారు చేయడానికి. కీరా పేస్ట్‌లో ఒక టేబులు స్పూన్ అన్ ఫ్లేవర్డ్ జెలటిన్ వేస్ మెత్తని పేస్ట్‌లా చేయండి. ఈ పేస్ట్‌ను ముఖానికి అప్లై చేసి.. 20 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత పీల్



# టాలీవుడ్ డైరెక్టర్‌తో డేటింగ్ రూమర్స్? ఆ హీరోతో రిలేషన్‌లో ఉన్నానంటూ హీరోయిన్ ట్విస్ట్!



చిత్ర పరిశ్రమలో బ్యాచిలర్ లైఫ్‌ను ఎంజాయ్ చేస్తున్న నటీనటులంతా ఒక్కొక్కరిగా మ్యారేజ్ లైఫ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నా. టాలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకు ఈ ట్రెండ్ కొనసాగుతోంది. ఎప్పటి నుంచో ప్రేమాయణం సాగిస్తున్న అమ్మాయిలంతా తమ పార్టనర్స్, కాబోయే భర్తలను పరిచయం చేస్తున్నారు. తాజాగా ఈ లిస్ట్‌లోకి తమిళ నటి బ్రిగిదా సాగా ఎంట్రీ ఇచ్చారు. ఈ వివరాల్లోకి వెళితే..

తమిళనాడుకు చెందిన బ్రిగిదా సాగా.. తొలుత ఆహా కళ్యాణం అనే తమిళ సీరియల్‌లో పవి టీచర్‌గా బాగా ఫేమస్ అయ్యారు. ఈ పాపులారిటీతో సినీరంగం నుంచి ఆమెకు అవకాశాలు వచ్చాయి. 2019లో అయోగ్య అనే సినిమాతో వెండితెర మీదకి అడుగుపెట్టారు బ్రిగిదా. ఆ తర్వాత వర్మా, మాస్టర్ సినిమాలలో నటించారు. వెళన్, ఇరవిన్ నిజాల్, గరుగన్, కొజిపణ్ణై చెల్లాదురై, మార్గాన్, ఇడ్లీ కడాయ్, హాట్ స్పాట్ సినిమాలతో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారు. సింధూరం, పెదకాపు పార్ట్ 1 సినిమాలతో తెలుగు వారిని కూడా ఆకట్టుకున్నారు.

అందరు హీరోయిన్ల మాదిరిగానే బ్రిగిదాపైనా పలు రూమర్స్ వచ్చాయి. ప్రధానంగా తెలుగు డైరెక్టర్, సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు ఫేమ్ శ్రీకాంత్ అడ్డాలతో బ్రిగిదా రిలేష-న్‌లో ఉన్నారంటూ అప్పట్లో వార్తలు వైరల్ అయ్యాయి. తెలుగు, తమిళ ఇండస్ట్రీలలో వీరి వ్యవహారం చర్చనీయాంశమైంది. శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో తెరకెక్కిన పెదకాపు సినిమాలో బ్రిగిదా సాగా నటించారు. ఈ సమయంలో వీరిద్దరి మధ్య ఏర్పడిన పరిచయం ప్రేమగా మారి ఇద్దరూ రిలేషన్‌లో ఉన్నట్లు గాసిప్స్ వైరల్ అయ్యాయి. అయితే ఇద్దరిలో ఎవరూ దీనిపై స్పందించలేదు.

కానీ తమిళ దర్శకుడు, నటుడు పార్థిబన్ అప్పట్లోనే బ్రిగిదా- శ్రీకాంత్ అడ్డాల వ్యవహారంపై ఘాటు వ్యాఖ్యలు చేస్తూ మీడియాపై మండిపడ్డారు. ఇదంతా ఒట్టిదేనని, వీరిద్దరి మధ్య ఎలాంటి బంధం లేదని తేల్చేశారు. శ్రీకాంత్ సతీమణి రాగసుధను తానే కోలీవుడ్‌కి పరిచయం చేశానని, ఇలాంటి వాటిని ఆమె అస్సలు పట్టించుకోదేదని పార్థిబన్ తేల్చేశారు. దాంతో శ్రీకాంత్ అడ్డాల- బ్రిగిదాల రిలేషన్ వార్తలకు చెక్ పడింది. ఇద్దరూ ఎవరి సినిమాలతో వారు బిజీగా ఉన్నారు. ఈ క్రమంలో బ్రిగిదా సాగా సైలెంట్‌గా షాకిచ్చారు. తాను ఒకరితో రిలేషన్‌లో ఉంటున్నానని, ప్రియుడితో ఉన్న ఫోటోను షేర్ చేశారు.

తమిళ నటుడు, యువ హీరో అనంత్ రామ్‌తో తాను రిలేషన్‌లో ఉన్నట్లు తాజాగా ఇన్‌స్టాగ్రామ్ ద్వారా వెల్లడించారు బ్రిగిదా. నా చిన్నప్పుడు అందమైన ప్రేమకథలు కేవలం సినిమాలలో ఉంటాయేమో అనుకునే దానిని, కానీ జీవితం నా కోసం అద్భుతమైన, అందమైన కథ రాసింది. నా ఫిలిం జర్నీలో నా లాంటి అభిరుచులు, కలలు ఉన్న అనంత్ నాకు తారసపడ్డాడు. స్నేహంతో మొదలైన మా బంధం ఇప్పుడు ప్రేమ వరకు వచ్చింది. అంతేకాదు.. మేమిద్దరం ఐ లవ్ యూ అని చెప్పుకుని వదిలేసే రకం కాదంటూ బ్రిగిదా రాసుకొచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతుండగా.. సినీ ప్రముఖులు, అభిమానులు, సన్నిహితులు బ్రిగిదా- అనంత్ రామ్ జోడీకి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. త్వరలోనే గుడ్ న్యూస్ చెప్పాలంటూ ఆకాంక్షిస్తున్నారు. అనంత్ రామ్ కూడా చిన్నా చితకా సినిమాలలో ఇప్పుడిప్పుడే నిలదొక్కుకునే యత్నాల్లో ఉన్నాడు.




## హైదరాబాద్‌లో సల్మాన్ ఖాన్ సందడి.. నయనతార ఎంట్రీతో పెరిగిన అంచనాలు!




బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ మోస్ట్ అవేటెడ్ ప్రాజెక్ట్ 'ఎంజ63' షూటింగ్ ఈ వారమే హైదరాబాద్‌లో మొదలు కానుంది. ఈ భారీ షెడ్యూల్ కోసం దర్శకుడు వంశీ పైడిపల్లి ఇప్పటికే నగరంలోని కీలక లొకేషన్లను ఫైనలైజ్ చేశారు. సల్మాన్ రాక కోసం ఇక్కడి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. బాలీవుడ్, టాలీవుడ్ కలయికలో వస్తున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్ సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. తమ నగరంలోనే ఇంత పెద్ద సినిమా షూటింగ్ జరుగుతుండటంతో స్థానిక సినీ ప్రియులు ఖుషీ అవుతున్నారు. షూటింగ్ షెడ్యూల్‌ను పక్కాగా ప్లాన్ చేసిన చిత్ర యూనిట్, ఈ వారాంతంలో పనులన్నీ పూర్తి చేసింది. ఈ సినిమా కోసం లేడీ సూపర్ స్టార్ నయనతార తన బిజీ కాల్ షీట్ నుంచి ప్రత్యేకంగా డేట్స్ కేటాయించారు. ఆమె రాకతో ఈ పాన్-ఇండియా ప్రాజెక్ట్‌కు మరింత స్టార్ వాల్యూ పెరిగింది. షూటింగ్ స్పాట్స్ దగ్గర ఫ్యాన్స్ రద్దీని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ పోలీసులు కూడా ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. హీరోయిన్ డేట్స్ విషయంలో ఉన్న సస్పెన్స్‌కు ఈ అప్‌డేట్‌తో తెరపడింది.

నగరంలోని ఐకానిక్ లొకేషన్లతో పాటు ప్రైవేట్ స్టూడియోల్లో భారీ యాక్షన్ సీక్వెన్స్‌లను చిత్రీకరించనున్నారు. దాదాపు మూడు వారాల పాటు ఈ షెడ్యూల్ కొనసాగనుంది. సల్మాన్ ఖాన్ లుక్ లీక్ అవ్వకుండా చిత్ర యూనిట్ కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకుంటోంది. సినిమా ఫస్ట్ హాఫ్‌కు ఈ షెడ్యూల్ వెన్నెముక లాంటిదని తెలుస్తోంది. ఇప్పటికే స్టంట్ కోఆర్డినేటర్లు, నటీనటులు హైదరాబాద్ చేరుకుని రిహార్సల్స్ మొదలుపెట్టేశారు. షూటింగ్ కోసం సిద్ధమైన నయనతార సల్మాన్ గ్లోబల్ స్టార్‌డమ్, వంశీ పైడిపల్లి మేకింగ్ స్టైల్ కలిసి ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇవ్వనున్నాయి. సౌత్ ఇండియన్ నేటివిటీ మిస్ అవ్వకుండా మేకర్స్ ప్రతి ఫ్రేమ్‌ను జాగ్రత్తగా డిజైన్ చేస్తున్నారు. సల్మాన్-నయనతార జోడీ మధ్య కెమిస్ట్రీ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. ఈ కాంబినేషన్ సౌత్ మార్కెట్‌లో సినిమాకు భారీ ఓపెనింగ్స్ తెచ్చిపెడుతుందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. నయనతార ఈ ప్రాజెక్ట్‌లో ఉండటం దక్షిణాది రాష్ట్రాల్లో సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. లోకల్ టెక్నీషియన్లతో సందడి సినిమాకు పక్కా రీజినల్ ఫ్లేవర్ తీసుకురావడానికి చాలా మంది తెలుగు టెక్నీషియన్లు ఈ ప్రాజెక్ట్‌లో భాగమయ్యారు. వంశీ పైడిపల్లి ఈ చిత్రాన్ని అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో విజువల్ వండర్‌గా తీర్చిదిద్దుతున్నారు. స్థానిక టాలెంట్‌ను ప్రోత్సహించడం ఈ ప్రాజెక్ట్ ప్రత్యేకత.

# ఆల్ఫా బాక్సాఫీస్ రేస్ ప్రారంభం.. అడ్వాన్స్ బుకింగ్ రెస్పాన్స్ ఎలా ఉందంటే?




బాలీవుడ్ యువ హీరోయిన్లు ఆలియా భట్, శర్వరీ వాఘ్ తమ కొత్త సినిమా 'ఆల్ఫా'తో బాక్సాఫీస్ వద్ద యాక్షన్ మోత మోగించడానికి సిద్ధమయ్యారు. జూన్ 26, 27 తేదీల్లో విడుదలైన కొత్త ప్రోమోలు సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తున్నాయి. జులై 3న విడుదల కానున్న ఈ సినిమా కోసం దేశవ్యాప్తంగా సినీ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. యష్ రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్‌లో వస్తున్న ఈ చిత్రం ఒక సరికొత్త మలుపుగా నిలవనుంది.

ఈ సినిమాలో ఆలియా, శర్వరీ అత్యంత కఠినమైన పోరాట దృశ్యాల్లో నటించారు. ఒక సూపర్ స్పై పాత్ర కోసం ఆలియా భట్ ఎంతో కష్టపడి శిక్షణ తీసుకుంది. శర్వరీతో కలిసి ఆమె చేసే హై-వోల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్‌లు ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇవ్వనున్నాయి. ముఖ్యంగా మహిళా ప్రధాన యాక్షన్ సినిమాలను ఇష్టపడే ఆడియన్స్‌ను ఈ చిత్రం భారీగా ఆకట్టుకోనుంది.

**ఆల్ఫా అడ్వాన్స్ బుకింగ్ ట్రెండ్స్.. ఇండియా వైడ్ రిలీజ్ డీటెయిల్స్**

జులై 3న థియేటర్లలో ఈ సినిమా సందడి మొదలుకానుంది. ఇప్పటికే బుక్‌మైషో, పీవీఆర్ వంటి యాప్స్‌లో అడ్వాన్స్ బుకింగ్ అలర్ట్స్ కనిపిస్తున్నాయి. ఫస్ట్ డే ఫస్ట్ షో టికెట్ల కోసం ఫ్యాన్స్ అప్పుడే పోటీ పడుతున్నారు. మెట్రో నగరాలతో పాటు టైర్-2 సిటీల్లోనూ ఈ సినిమాపై భారీ హైప్ కనిపిస్తోంది.

**ఆలియా భట్ 'ఆల్ఫా' తెలుగు వెర్షన్.. ఏపీ, తెలంగాణ స్క్రీన్ అప్‌డేట్స్**

తెలుగు రాష్ట్రాల్లోనూ ఈ సినిమా గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. హిందీతో పాటు తెలుగు డబ్బింగ్ వెర్షన్ కూడా భారీ ఎత్తున విడుదల కానుంది. హైదరాబాద్, వైజాగ్ వంటి నగరాల్లో ఐమాక్స్ , పీఎక్స్‌ఎల్ వంటి ప్రీమియం స్క్రీన్లలో ఈ సినిమాను వీక్షించవచ్చు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని ప్రేక్షకులకు వరల్డ్ క్లాస్ విజువల్ ఎక్స్‌పీరియన్స్ అందించేలా ప్లాన్ చేస్తున్నారు.

**ఆల్ఫా యాక్షన్ డిజైన్.. స్పై యూనివర్స్‌లో సరికొత్త ప్రయోగం**

పఠాన్, టైగర్ సిరీస్ వంటి బ్లాక్ బస్టర్ సినిమాల బాటలోనే 'ఆల్ఫా' కూడా రూపొందింది. అయితే, మహిళా స్పైల కోణంలో కథను నడిపించడం ఈ సినిమా ప్రత్యేకత. భారీ బడ్జెట్, విదేశీ లొకేషన్లు, ఖరీదైన స్టంట్స్ ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. ఈ ఏడాది గ్లోబల్ లెవల్లో స్పై జానర్ సినిమాలకు ఈ చిత్రం కొత్త ఊపునిస్తుందని ట్రేడ్ విశ్లేషకులు భావిస్తున్నారు.

**ఆల్ఫా ఇన్‌స్టాగ్రామ్ ప్రోమోలు.. అప్‌డేట్స్ మిస్ అవ్వకండి**

మంచి సీట్లు మిస్ అవ్వకుండా ఉండాలంటే డిజిటల్ ప్లాట్‌ఫామ్స్‌లో టికెట్ రిమైండర్లు సెట్ చేసుకోవడం మంచిది. లేటెస్ట్ అప్‌డేట్స్, సాంగ్ రిలీజ్ వివరాలు, బిహైండ్ ది సీన్స్ వీడియోల కోసం ఆలియా భట్ అఫీషియల్ ఇన్‌స్టాగ్రామ్ పేజీని ఫాలో అవ్వండి. సినిమా రిలీజ్ కంటే ముందే ఎక్స్‌క్లూజివ్ విషయాలను తెలుసుకోవడానికి ఇది ఫ్యాన్స్‌కు మంచి అవకాశం.

# ది బాయ్ మూవీ రివ్యూ అండ్ రేటింగ్

మర్డర్ కేసులో జైలు శిక్ష అనుభవించిన మేరి లుకా (ఫర్జానా పాలథింగల్) జైలులోనే బిడ్డకు జన్మనిస్తుంది. శిక్షాకాలం పూర్తయిన తర్వాత కొడుకు వాసుదేవ్ (ఆదిశేషన్ కేఆర్)తో కలిసి బయటకు వస్తుంది. తమ ఐడెంటిటీ గురించి తెలియకుండా జాగ్రత్త పడుతూ పలు ప్రదేశాల్లో తలదాచుకొనే ప్రయత్నం చేస్తుంది. ఆ క్రమంలో ఓ వృద్ధురాలి సంరక్షణగా చేరుతుంది. అయితే తన కుటుంబానికి దూరంగా బతుకుతున్న వృద్ధురాలి కోరిక మేరకు చనిపోయిన తర్వాత ఆమె పార్థీవ దేహాన్ని తన ఇంటిలోనే పాతిపెడుతుంది. ఈ విషయం తెలుసుకొన్న కొడుకు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మేరిని అరెస్ట్ చేస్తారు. ఆ సమయంలో వాసుదేవ్ స్కూల్ వెళ్లడంతో తల్లి నుంచి విడిపోతాడు

మేరీ లుకా ఏ పరిస్థితుల్లో హత్య కేసులో ఇరుక్కొన్నది? మారు పేర్లతో తల్లి కొడుకులు ఎందుకు రహస్య జీవితాన్ని కొనసాగించారు? తమ గతం గురించి కొడుకు ఎలాంటి కథలు చెప్పింది? తల్లికి కొడుకు ఎలా అండగా నిలుస్తాడు? తల్లితో విడిపోయిన తర్వాత వాసుదేవ్ పరిస్థితి ఏమిటి? వాసుదేవ్ ఎలా పెరిగాడు? తల్లిని వెతకడానికి ఎలాంటి ప్రయత్నాలు చేశాడు? తల్లి ఆచూకీ కోసం ఎవరెవర్ని కలిశాడు? వాసుదేవ్ లైఫ్‌లో అబ్బాస్ (టొవినో థామస్) పాత్ర ఏమిటి? తల్లి, కొడుకు ఎలా కలిశారు? అనే ప్రశ్నలకు సమాధానమే ఈ సినిమా కథ.

తల్లి, కొడుకుల రహస్య ప్రయాణం, ఐడెంటిటీ తెలియకుండా జాగ్రత్త పడటమనే అంశాలతో కథ చాలా స్లోగా సాగుతుంది. ఈ సినిమా సన్నివేశాల్లో డీటెయిలిటీ ఎక్కువ కావడంతో సినిమా కొంత డాక్యుమెంటరీ టచ్ అనిపిస్తుంది. కాకపోతే 70 ఏళ్ల వృద్ధురాలి క్యారెక్టర్ కథలోకి వచ్చిన తర్వాత కొంత ఫన్‌తో సాగడం ఫీల్‌గుడ్‌గా అనిపిస్తుంది. తల్లి, కొడుకులు విడిపోయిన తర్వాత స్టోరీలో ఎమోషన్స్, సెంటిమెంట్ అంశాలు ఎలివేట్ అయ్యేలా చిదంబరం సినిమాను తెరకెక్కించారు. టొవినో థామస్ అతిథి పాత్రలో కనిపించినప్పటికీ.. సినిమా కథకు అంతగా ఉపయోగపడేలా కనిపించదు. కాకపోతే భావోద్వేగంతో సాగే సినిమాగా ఓ హానెస్ట్ అటెంప్ట్ కనిపిస్తుంది. పెర్ఫార్మెన్స్‌కు స్కోప్ ఉన్న సినిమాగా హృదయాలను టచ్ చేస్తుంది. ఈ సినిమాను కొంత ఓపికగా చూడాల్సిన పరిస్థితి ఉంటుంది.

నటీనటుల పెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. ఫర్జానా, ఆదిశేషన్ ఇద్దరు మాత్రమే సినిమాను నిలబెట్టారని చెప్పవచ్చు. వారు తమ పాత్రల్లో జీవించడంతో ప్రతీ సన్నివేశం బాగా పండింది. డిఫరెంట్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్‌ను ఫర్జానా చాలా సులభంగా, అలవోకగా పోషించారు. చిన్నవాడైనా పిల్లాడు తన వయసుకు మించిన పరిణతితో ఆకట్టుకొన్నారు. మిగితా పాత్రల్లో కనిపించిన వారు తమ క్యారెక్టర్ల డెప్త్ మేరకు ఫర్వాలేదనిపించారు. ఈ సినిమాకు ప్రధానంగా సినిమాటోగ్రఫి, మ్యూజిక్ పూర్తిస్థాయిలో సపోర్టుగా నిలిచాయి. బ్యాక్ గ్రౌండ్ స్కోరు సన్నివేశాలను ఎమోషనల్‌గా మార్చాయి. ఆటవీ ప్రాంతం, గ్రామీణ ప్రాంతంలో సాగే సినిమా కావడంతో పల్లె, అడవి అందాలను చక్కగా కెమెరాలో బంధించారు. సాధారణంగా భారీ బడ్జెట్ సినిమాలను రూపొందించే కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వెంకట్ కే నారాయణ తొలి ప్రయత్నంగా కంటెంట్ ప్రధానమైన సినిమాతో రావడం కొంత ఆశ్చర్యం కలిగిస్తుంది. అయితే మంచి ఉన్నత నిర్మాణ విలువలతో ఈ సినిమాను అందించారు. చైల్డ్ డ్రామా, మదర్, సన్ రిలేషన్స్, సైకాలజీ సర్వైవల్ థ్రిల్లర్స్ చూడాలనుకొనే వారికి బాలన్: ది బాయ్ చక్కటి ఆప్షన్. కాకపోతే కొంత ఓపికగా చూస్తే మంచి అనుభూతి కలుగుతుంది.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com